వాహనాల దొంగలు అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రోహిణి ప్రియదర్శిని

కంటోన్మెంట్, జూన్ 10: జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తున్న నిందితులను బోయిన్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో నార్త్ జోన్ డీసీపీ రోహిణి ప్రియదర్శిని వివరాలను వెల్లడించారు. సురారం కాలనీకి చెందిన రజాక్ ఖాన్(38), యోహను (30), వెంకటప్పయ్య (28) స్నేహితులు. కొంత కాలంగా నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పార్కింగ్ చేసి ఉన్న 14 ద్విచక్ర వాహనాలను దొంగిలించి, నకిలీ పత్రాలతో ఓఎల్ ఎక్స్ యాప్ ద్వారా విక్రయిస్తున్నారు. నిందితులను అరెస్టు చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ అశోక్, ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి, డీఐ సర్దార్ నాయక్, తుల్జీరాం, శివ శంకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ELECTIONS TO THE MANAGING COMMITTEE OF PADMAVATHI CO-OPERATIVE URBAN BANK LTD.,
T.A.NO : 1454
H.NO.4-3-188 & 189, Ist Floor, Hill Street, Mahankali Street, Secunderabad-500003

ELECTION NOTICE

All the members of Padmavathi Co operative Urban Bank Ltd. Secunderabad are here by informed that, The State Cooperative Election Authority Notified the Elections to the Bank to be held on 26-06-2024. The Election Schedule is detailed below.

S.No.	Particulars	Time	Date	Place
1	Receipt of Nominations	11:00 AM-03:00 PM	14-06-2024 15-06-2024 18-06-2024	In the Premises of Padmavathi Co-op.Urban Bank Ltd., H.No.4-3-188 & 189, 1st Floor, Hill Street, Mahankali Street, Secunderabad-500003
2	Scrutiny of Nominations	11:00 AM onwards	19-06-2024	-Do-
3	Withdrawal of the Nominations	Up to 5.00 PM	20-06-2024	-Do-
4	Poling Day	08.00 AM to 4.00 PM	26-06-2024	-Do-
5	Counting of Votes and declaration of results	4.30 PM onwards	26-06-2024	-Do-

For further details please contact the Election Officer on phone (+91-9100115767)
Date: 10-06-2024 T.Venkat Reddy, Election Officer
Place: Secunderabad Padmavathi Co-operative Urban Bank Ltd.,

పసిపిల్లలను విక్రయించే సూత్రధారులెక్కడ..?

రెండు రాష్ట్రాల పోలీసుల గాలింపు

అయినా.. ముందుకు సాగని దర్యాప్తు

హోంలోని పిల్లలు.. తల్లిదండ్రుల చెంతకు చేరేనా..?

సిటీబ్యూరో, జూన్ 10 (నమస్తే తెలంగాణ): పసిపిల్లల విక్రయాల కేసులో అసలు సూత్రధారులెవరు..! అనే విషయాన్ని ఇప్పటికీ రాచకొండ పోలీసులు గుర్తించలేదు. ఢిల్లీ, పుణెలోని ప్రధాన ఏజెంట్ల ఆచూకీ తెలిస్తేనే.. హోంలో ఉన్న పిల్లల అసలు తల్లిదండ్రులను గుర్తించే అవకాశం ఉన్నది. చిన్న పిల్లలను విక్రయిస్తున్న ముఠా వ్యవహారాన్ని గత నెలలో ఒక స్వచ్ఛంద సంస్థ చొరవతో పోలీసులు గుర్తించి, 11 మందిని అరెస్టు చేసి, 14 మంది పసి పిల్లలను కాపాడిన విషయం తెలిసిందే. ఇక్కడ పట్టుబడ్డ ముఠా మాదిరిగానే ముంబై థానే పోలీసులు కూడా ఎనిమిది మంది సభ్యులున్న ఏజెంట్ల ముఠాను అరెస్టు చేసి, మూడు నెలల పసిపాపను కాపాడారు. అక్కడ పోలీసులు డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి ఈ ముఠా వ్యవహారాన్ని బయటకు తెచ్చారు. ఈ రెండు ముఠాలకు సంబంధించిన సమాచారాన్ని తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులు ఒకరికొకరు షేర్ చేసుకున్నారు. అయితే, మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న కీలకమైన ముఠా ఆచూకీ మాత్రం ఇప్పటికీ గుర్తించలేదు. మేడిపల్లి పోలీసులకు పట్టుబడ్డ ముఠా 60 మంది పసిపిల్లలను విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. థానే పోలీసులు అరెస్టు చేసిన ముఠా మరెంత మందిని విక్రయించిందనే విషయంలో స్పష్టత రావాల్సి ఉన్నది. ముఠా నుంచి పోలీసులు కాపాడిన పసిపిల్లలు శిశు విహార్‌లో ఉన్నారు. అయితే, ముంబై, పుణెతో పాటు ఢిల్లీ మూలాలున్న కీలక నిందితులను పట్టుకుంటే.. ఎక్కడి నుంచి ఎంత మంది పిల్లలను తెచ్చారనే విషయంలో స్పష్టత రానున్నది. ఏజెంట్లను అరెస్టు చేసి 15 రోజులు అయ్యింది. మిగతా నెట్‌వర్క్‌ను గుర్తించడంలో దర్యాప్తు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉన్నది. పోలీసులకు పట్టుబడ్డ ఏజెంట్లకు, పిల్లలను విక్రయించిన మరో ముగ్గురు ఏజెంట్ల ముఠా ఆచూకీ తెలిసినప్పుడే.. ఈ కేసు వేగంగా ముందుకు వెళ్లేందుకు అవకాశాలున్నాయి. ఢిల్లీకి చెందిన కిరణ్, ప్రీతి, పుణెకు చెందిన కన్నయ్య పట్టుబడితేనే పిల్లల అసలు తల్లిదండ్రులెవరు.. ఎక్కడి నుంచి పిల్లలను ఎత్తుకొచ్చారు.. అనే విషయం తెలుస్తుంది. స్థానికంగా ఉన్న ఏజెంట్లు పోలీసులకు పట్టుబడటంతో ఢిల్లీ, పుణెలో ఉన్న ముగ్గురు ఏజెంట్లు అజ్ఞాతంలోకి వెళ్లారు. ఇప్పటికీ మేడిపల్లి పోలీసులు వీరి కోసం గాలించినా.. ఫలితం లేకుండా పోయింది. మహారాష్ట్ర పోలీసులు సైతం ఈ ముఠా కోసం వెతుకుతున్నారు. అయినా, కీలక నిందితులు తప్పించుకుంటున్నారు.

అసలు తల్లిదండ్రులను గుర్తించాలంటే..!

పసి పిల్లలను విక్రయిస్తున్న ముఠాకు సంబంధించిన మూలాల వరకు వెళ్లి.. వారి తల్లిదండ్రులను పోలీసులు గుర్తించాలి. అయితే, ఇక్కడ కొందరు తమ పిల్లలను స్వచ్ఛందంగానే డబ్బు కోసం ముఠాలకు విక్రయించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో ఎక్కడ కూడా పసి పిల్లల కిడ్నాప్, అదృశ్యానికి సంబంధించిన కేసులు నమోదు కాలేదు. స్వచ్ఛందంగా పిల్లలను విక్రయించిన వారు ఇప్పుడు తమ చిరునామాలను కూడా మార్చే అవకాశం ఉన్నది. మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసిన ఏజెంట్ల ముఠా విక్రయించిన మరో 46 మంది పసి పిల్లల ఆచూకీని గుర్తించాల్సి ఉన్నది. అదే విధంగా వారికి జన్మనిచ్చిన తల్లిదండ్రులను కూడా గుర్తించాల్సి ఉన్నది. ఈ కేసును ఇప్పుడు రాచకొండ పోలీసులు చివర వరకు తీసుకెళ్తారా..? ఇక్కడే వదిలేస్తారా..? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉన్నది. ప్రస్తుతం అధికారుల బదిలీలు ఉండవచ్చన్న చర్చ జరుగుతోంది. దీంతో కింది స్థాయిలో ఉండే అధికారులు సైతం వేచి చూసే ధోరణితో ఉన్నారు. ఈ కేసు ప్రాధాన్యత రోజు రోజుకు తగ్గుతుందనే వాదన సైతం వినిపిస్తోంది. శిశు విహార్‌లో ఉన్న 14 మంది పిల్లలు ఆరోగ్యంగానే ఉన్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. వారి అసలు తల్లిదండ్రులను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారని వారు చెబుతున్నారు. ఇటీవల పసి పిల్లలను పోలీసులు రెస్క్యూ చేసి, వారిని శిశు విహార్‌కు తరలించిన విషయం తెలిసిందే. తమ పిల్లలను తీసుకెళ్లొద్దంటూ.. పెంచిన తల్లులు వేడుకున్నారు. ఆ తరువాత కొందరు హోం వద్దకు కూడా వచ్చి తమ పిల్లలను తమకివ్వాలంటూ ప్రాధేయపడ్డారు. నిబంధనల ప్రకారమే దత్తత తీసుకోవాలని, అందుకు దరఖాస్తు చేసుకోవచ్చంటూ.. అధికారులు సూచిస్తూ.. వారికి కౌన్సెలింగ్ కూడా ఇస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

బండ్లగూడ, జూన్ 10: రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్ట ఆషమాబాద్ ప్రాంతానికి చెందిన బారాబూద్ (18) విద్యార్థిని. సోమవారం ఉదయం ఆమె రాజేంద్రనగర్ నుంచి ఆరంఘర్ చౌరస్తా మీదుగా తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నది. ఆరంఘర్ వద్ద ఓ మినీ ట్రావెల్ బస్సు ఆమె ప్రయణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ఆమె కింద పడిపోవడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

కస్టడీ పిటిషన్ తిరస్కరణ

నాంపల్లి కోర్టులు, జూన్ 10 (నమస్తే తెలంగాణ): సీసీఎస్, డీడీ ఏసీపీ ఉమామహేశ్వరరావును మరో మూడు రోజుల పాటు కస్టడీకి అనుమతించాలని కోరుతూ.. ఏసీబీ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం జడ్జి అఫ్రోజ్ అక్తర్ తిరస్కరించారు. గతంలో ఇచ్చిన మూడు రోజుల కస్టడీ సమయం సరిపోయిందని నిందితుల తరపు న్యాయవాది చేసిన వాదనలతో జడ్జి ఏకీభవించారు. ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు సోమవారం తీర్పు వెల్లడించింది. మూడు రోజుల కస్టడీ సమయంలో నిందితుడి నుంచి సేకరించిన సమాచారం మేరకు ఏసీబీ అధికారులు అరెస్టుల పర్వం కొనసాగించేందుకు చర్యలు మొదలుపెట్టారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

బండ్లగూడ, జూన్ 10: ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. అత్తాపూర్ పోలీసుల కథనం ప్రకారం.. చింతల్ మెట్ ప్రాంతానికి చెందిన పాండు(50) కూడలి వద్ద నుంచి రోడ్డు దాటుతుండగా, నౌ నంబర్ నుంచి రాజేంద్రనగర్ వెళ్లే బస్సు అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాండు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నదని పోలీసులు తెలిపారు.

చెరువులో పడి..

మేడ్చల్, జూన్ 10: చేపలు పట్టడానికి వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన షేక్ అమీర్(33) బతుకుదెరువు కోసం వచ్చి మేడ్చల్ మున్సిపాలిటీలోని అత్వేల్లిలో ఉంటున్నాడు. సోమవారం గ్రామ పరిధిలోని చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. మహారాష్ట్రలోని మృతుడి స్వగ్రామానికి మృతదేహాన్ని తరలించేందుకు డబ్బులు లేక కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాతలెవరైనా.. ముందుకొచ్చి మృతదేహాన్ని తరలించేందుకు ఆర్థిక సాయం చేయాలని కోరుతున్నారు.

గృహ హింసతో మహిళ ఆత్మహత్యాయత్నం

ఖైరతాబాద్, జూన్ 10: గృహ హింస తాళలేక ఓ మహిళ ఆత్మహత్యకు యత్నించింది. ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఖైరతాబాద్ నివాసి లక్ష్మీబాయి గృహిణి, ఆమె భర్త రమేశ్ ఎర్రగడ్డ మానసిక చికిత్స దవాఖానలో కామాటీగా పని చేస్తున్నాడు. వారికి ఎనిమిదేండ్ల కొడుకు, ఆరేండ్ల కుమార్తె ఉన్నారు. భర్త రమేశ్ మద్యానికి బానిసై.. తరచూ భార్యను కొడుతున్నాడు. భర్త పెట్టే బాధలు భరించలేక స్పిరిట్ బాటిల్‌లోని ద్రావణాన్ని ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నది. తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబసభ్యులు చికిత్స కోసం ఉస్మానియా దవాఖానలో చేర్పించారు. 48 శాతం కాలిన గాయాలతో ఆమె చికిత్స పొందుతున్నది. భర్త వల్లే ఆత్మహత్యకు యత్నించినట్లు లక్ష్మీబాయి మెజిస్ట్రేట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చింది. ఈ మేరకు రమేశ్‌పై 498ఏ సెక్షన్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

తాగిన మైకంలో ఒంటిపై డీజిల్ పోసుకొని..

ఖైరతాబాద్, జూన్ 10: తాగిన మైకంలో ఓ వ్యక్తి ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఏఎస్ఐ శ్రీరాములు కథనం ప్రకారం.. ఖైరతాబాద్ నివాసి పర్వతాలు (33) పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన భార్య సుశీల. పర్వతాలు మద్యానికి బానిసై తరచూ భార్య సుశీలతో గొడవ పడుతున్నాడు. సోమవారం కూడా డబ్బుల విషయంలో భార్యతో గొడవ జరిగింది. దీంతో ఆమెను బయటకు వెళ్లగొట్టి.. ఇంట్లో ఉన్న డీజిల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు. పోలీసులకు సమాచారం అందించగా, బాధితుడిని చికిత్స కోసం ఉస్మానియా దవాఖానలో చేర్పించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

హత్యాయత్నం కేసులో అరెస్టు

అబిడ్స్, జూన్ 10: పాత కక్షలతో ఓ వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన రౌడీషీటర్లతో పాటు మరో ముగ్గురిని మంగళ్‌హాట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోషామహల్ ఏసీపీ కె.వెంకట్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ మహేశ్ గౌడ్ వివరాలను వెల్లడించారు. బలరాంగల్లి నివాసి మన్మోహన్‌సింగ్(45) రౌడీషీటర్. గంజాయి విక్రయిస్తుంటాడు. శివలాల్‌నగర్‌లో నివాసి సురేందర్‌సింగ్‌తో పాత కక్షలు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. సురేందర్‌సింగ్ ఈనెల 7వ తేదీ రాత్రి రహీంపురా మీదుగా వెళ్తున్నాడని తెలుసుకున్న మన్మోహన్‌సింగ్‌తోపాటు మరో ఎనిమిది మంది వెంబడించి గొడ్డలితో దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడ్డారు. సురేందర్‌సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. రౌడీషీటర్ మన్మోహన్‌సింగ్, శంకర్‌సింగ్, రాజు సింగ్, కిషన్ సింగ్, రౌడీషీటర్ పుష్పరాజ్ సింగ్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. మనీశ్, ధన్‌రాజ్, అనిల్ అలియాస్ పోలో, చోటు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఎస్ఐ షేక్ అస్లం దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్టుల పిల్లల స్కూల్ ఫీజులో రాయితీ

సిటీబ్యూరో, జూన్ 10(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో 2024-25వ విద్యా సంవత్సరానికి గాను జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇస్తూ జిల్లా విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్‌లో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల భారం మోయలేనంతగా ఉన్నదని, జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్(హెచ్‌యూజే) జిల్లా అధ్యక్షులు శిగ శంకర్, కార్యదర్శి ఖాజా అబ్దుల్ హమీద్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఏ.రాజేశ్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం చేసిన విన్నపానికి జిల్లా విద్యాశాఖ స్పందించింది. ఈ మేరకు ఫీజుల్లో రాయితీ కల్పించాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసింది. దీనికి సంబంధించిన సర్క్యులర్ పత్రాన్ని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణీ హెచ్ యూజే ప్రతినిధులకు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085.
NT-327846

WATER PROOFING
★Srinivas Water Proofing Service: Specialist in Walls, Slab Crack Filling, Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 yrs. We also do Plumbing & Painting Works. Ph: 9912802431.
NT-333876

PEST CONTROL
★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-334110

OLD AGE HOME
★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083.
NT-327838

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-334207

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-328144

GOLD RELEASE
★మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779.
NT-327656

INSURANCE ADVISOR
★Health Insurance Advisor: 1) Without Investment, 2) Training and Support, 3) Additional Income, 4) Financial Freedom, 5) Life Time Income, 6) No Target - No Limit, 7) Part or Full Time. Dont' Disturb Current Job / Business / Study. For more details: 9866430054.
NT-334107

TOURS & TRAVELS
★మహదేవ టూర్స్: చార్ ధాం యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377.
NT-339515

PLOT FOR SALE
★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598.
NT-333858

PLOT FOR SALE
★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961.
NT-333873

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027.
NT-327828

HOUSE FOR SALE
★వరంగల్ హైవే @ ఆలేరు టౌన్‌కి అతి సమీపంలో DTCP అప్రూవ్డ్ TLp No. 232/2022/H కేవలం @ 17.90 లక్షలకే indp ఇల్లు కట్టుకోవడానికి అనుకూలమైన స్థలం. స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9030751733.
NT-333878

రెసిడెన్షియల్ ప్లాట్లు
★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255.
NT-320394

WANTED
★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి.
NT-016

★RTC X రోడ్స్, గాంధీనగర్ బాయ్స్ హాస్టల్‌లో హాస్కీపింగ్‌కు ఊడ్చుటకు, కడుగుటకు స్త్రీ/పు, భార్యాభర్తలైనా కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. Ph: 9949338350.
NT-2387

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 90003333325ని సపోర్ట్ చేస్తాము.
NT-339516

★రక్షణ సెక్యూరిటీ ఆఫీస్‌లో పని చేయుటకు టెలికాలర్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యత. 8500199996.
NT-334139

★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602.
NT-327629

TEACHERS REQUIRED
★Wanted Trained, & Experienced Teachers to teach upto 7th Class and an Adm. / Comp. Asst. for a New School in Balaji Nagar, Yapral, Sec-Bad. Send CVs to chakrusvn@gmail.com, 9391574284.
NT-334223

CHANGE OF NAME
★I, A.PRAVEEN REDDY, R/o. H.No. 2-2-22/4, Indra Heights, Flat No. 102, D.D. Colony, Hyderabad. Changed My Son Name as AILENI HARI ESHAN REDDY instead of AILENI HARI ESHAN.
NT-327663

★I, MACHERLA RAKESH, S/o. M.Venkatesh, R/o. Plot No. 68, West Marredpally, Secunderabad-500 026, T.S. I Changed My Name to MACHERLA RAKESH KUMARA.
NT-01831

★PVS GAYATHRI ANURADHA, R/o. H.No. 12-1-169BE/115, Flat No. 115, Bhagya Enclave, Road No. 2, Sri Sai Narayana Colony, Near Jaipuri Colony Last Bus Stop. Nagole, GSI (Sr) Bandlaguda, KV Ranga Reddy-500 068, Telangana. Changed My Name as BHANDARU GAYATHRI ANU RADHA.
NT-327731

కావలెను
మహిళా అభివృద్ధి సంఘం (CBO), బృందావన్ నగర్, చంపాపేట్, సరూర్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నందు ORW పోస్టులు ఖాళీగా ఉన్నాయి. MAS-CBO ORW రిక్రూట్‌మెంట్‌లు కోరుచున్నది. Positions: 05, Job Role: Out reach Worker, Qualification: 10th to Inter, Salary: 10,500/-, Travel Allowance: 1,500/-. సంప్రదించు వివరాలు: Mail ID: mashyd01@gmail.com. Ph.No.: 9553992916/ 9849184004

CHANGE OF NAME
★I, NAGA DUTTA SATHYA VENKATA RAMANA GUNDAMRAJU (Old Name), S/o. Gundamraj Rajendranath, R/o. H.No. 13=8-20/A, F.No. 101, Sri Sai Residency Apartments, Gowtham Nagar, Gaddiannaram, Dilsukhnagar, Hyderabad-060, T.S. I have Changed My Name as GUNDAMRAJ VENKATA RAMANA.
NT-325805

★I, MALLEPALLI NARSA REDDY, H.No: P35, H.No. 4-9-651/2, Road-8, Vinayaka Nagar, Hayathnagar, Ranga Reddy Dist., Telangana State-501 505. I have Change My Name from MALLEPALLI NARSA REDDY to MALLEPALLI NARSI REDDY, S/o. Penta Reddy.
NT-333881

LOST
★I, MIRYALA SANTHOSH, Amrutha Hills, Manikonda. I Lost My 10th Certificate at the Manikonda Bus Stop. If found, please Call: 6300842908.
NT-10562

★I, VIVEK KUMAR MISRA, S/o. Aditya Prakash Misra, H.No. 3-7-218 to 220, Gayatri Elegant Apats., Kharkhana, Tirumalagiri, Secunderabad. Lost Ultra Tech CemCo Ltd. Share Certificate No: 00067075, Distinctive Numbers: 032542215 - 032542254, Folio No: 07520204, Nos. 40 at My Residence. If anyone find, pl. Call: 8008941444.
NT-97590

★I, GURVINDER SINGH SETHI, S/o. Savinder Singh, R/o. Flat No. 308, Saket Suman Tower, Kapra, Malkajgiri District. Lost My Original Title Deed No. 6081/1989, SRO Medchal, travelling from ECIL to Saketh Suman Tower on 28/05/2024. Anybody found, please inform. Ph: 9000823012.
NT-97591

★I, QAZI MOHAMMED MINHAJUDDIN, S/o. Feroz Uddin Qazi Mohammad, R/o. H.No. 11-4-694, Jama Masjid, Chilkalguda, Sec-bad. I Lost My Original Passport bearing Number Y2071663 at Begum Bazar Chatri while I am passing from MG Bridge to MJ Market. If anyone found, Call: 9908602535.
NT-334234

★I, ARATI SINGH, W/o. Harijee, R/o. P.No. 15, 16, 17 &18, Flat No. 504, Sri Sai Classic Apartments, Khanamet, Hyderabad-500 084, T.S. I have Lost My Original Sale Deed Document No. 6591/2013 on Date: 18-10-2013, SRO Gandipet, while travelling from KPHB to Madhapur on 02-06-2024. If found by anyone, pls. Contact Ph: 9440176450.
NT-333879

★I, CHEDALAVADA PANDU RANGA RAO, S/o. Lakshmi Narashimha Rao, R/o. Flat No. C-03, Plot No. 1079/81, Sri Sai Balaji Pushpanjali Residency, Next to Game Point, Siddhi Vinayak Nagar, Madhapur, Serlingampally, K.V.Rangareddy-500 081, T.S. I have Lost My Original Sale Deed Document No. 6590/2013 on Date: 18-10-2013, SRO at Gandipet, while travelling from KPHB to Madhapur on 02-06-2024. If found by anyone, pls. Contact Ph: 9849093003.
NT-333880

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/- (5% GST కలుపుకుని)
Cell: 9848077867
అత్తాపూర్, పేట్లబుర్జ్ : 9182777202 | అమీర్‌పేట్, పేరేడ్‌పల్లి : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L. : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

కార్మికుల ప్రాణాలతో ఏజెన్సీల చెలగాటం..!

పీఎఫ్, ఈఎస్ఐ కార్డుల అందజేతలో విఫలం

ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ డిమాండ్

సిటీబ్యూరో, జూన్ 10(నమస్తే తెలంగాణ): జలమండలిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఈఎస్ఐ కార్డులు అందజేయడంలో, పీఎఫ్ చెల్లించడంలో ఘోరంగా విఫలమయ్యారని జలమండలి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నారాయణ విమర్శించారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యంగా ఉన్నారని ఆరోపించారు. డివిజన్ 6 ఎల్లారెడ్డి సెక్షన్‌లో పని చేసే చంద్రశేఖర్ ఆదివారం జరిగిన ఆటో ప్రమాదంలో కాలు, చెయ్యి విరిగి అపస్మారక స్థితిలో ఉన్నాడని, సుమతి ఏజెన్సీ, ఈఎస్ఐ కార్డులు అందజేయడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని నారాయణ తెలిపారు. కార్మికులకు ప్రమాదాలు జరిగినా పట్టించుకోని ఏజెన్సీలు, సుమతి ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలన్నారు. చంద్రశేఖర్ వైద్యానికి సహకరిస్తున్న జీఎం హరిశంకర్, డీజీఎం, మేనేజర్‌లకు ఈ సందర్భంగా యూనియ